

## నాసిరకం భోజనం పెడితే చర్యలు


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 12 నవంబర్ 2024 | ■ 12 పేజీలు


# దగ్గరుండి సర్వే సిబ్బందికి వివరాలు అందించి





- కుటుంబాల వివరాలు నమోదు చేయించి సంతకం చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు
- సమగ్ర కుటుంబ కులగనన సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి
- సామాజిక మధ్యమాల్లో వచ్చే వదంతులు, ఫేక్ మేసేజ్‌లు నమ్మవద్దు

వివరాలు 12లో

ఉట్నూర్ మండలంలోని కల్లూర్ గ్రామం.. ముప్పై గడపలు ఉన్న గోండు గూడెం.. ఖానాపూర్ నియోజక వర్గానికి ఎమ్మెల్యేను అందించిన గ్రామం అది.. ఇందిరమ్మ ఇంట్లో మనుగడ సాగించే వెడ్మ భీం రావు-వెడ్మ గిరిజాబాయి పెద్ద కుమారుడు వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో కల్లూర్ గూడ గ్రామం తెరపైకి వచ్చింది.. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆ గ్రామం వైపు అభివృద్ధి కిరణాలు ప్రసరిస్తున్నాయి. రోడ్డు సౌకర్యంలేని గ్రామానికి వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టగానే గ్రామానికి రోడ్డు మంజూరు చేయించి గ్రామస్తుల చిరకాల వాంచను తీర్చారు.. గ్రామాభివృద్ధికి సూక్ష్మ ప్రణాళికలు రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు. తమ ఊరి యువకుడు ఎమ్మెల్యే స్థాయికి ఎదగడం చూసి కల్లూర్ గూడెం మురిసిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్యా,ఉపాధి రాజకీయ,సమగ్ర కుల గణన సర్వే బృందం సోమవారం కల్లూర్ గూడ గ్రామంలోకి అడుగు పెట్టింది. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి తమ ఇంటికి చేరుకొన్న సర్వే సిబ్బందితో ఆత్మీయంగా మాట్లాడి తన కుటుంబ వివరాలను, తమ తల్లిదండ్రుల వివరాలను సిబ్బందికి వివరించి సర్వే ఫారాలాపై సంతకాలు చేశారు.



బాసర ట్రిపుల్ ఐటీలో

# మళ్లీ కలకలం

- ట్రిపుల్ ఐటీలో ఉరి వేసుకొని విద్యార్థిని బలవన్మరణం
- కళాశాల ఎదుట ఏబీవీపీ నాయకుల ఆందోళన
- పోలీసుల లాఠీఛార్జ్ ■ పలువురికి తీవ్రగాయాలు
- సెక్యూరిటీ సిబ్బంది లాఠీఛార్జ్‌లో ఒకరి పరిస్థితి విషమం
- మృతిపై అనుమానాలు ఉన్నాయంటున్న తల్లిదండ్రులు..
- కూతురి మృతిపై పోలీసులకు ఫిర్యాదు..
- పీయూసీ-2 సంవత్సరం చదువుతున్న నిజామాబాద్

జిల్లా ఆర్మూర్ మండలం పెర్కిట్ గ్రామానికి స్వాతి - 2లో

## మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



# మేం చెప్పం..



## మీకెందుకు ఆ వివరాలు..?

- మా అప్పులు తీరుస్తారా..
- వివరాలు ఇచ్చేందుకు జంకుతున్న జనం
- సర్వే అధికారులకు రివర్స్ ప్రశ్నలు..
- తలలు పట్టుకుంటున్న ఎన్యుమరేటర్లు
- మధ్యాహ్నం సర్వేతో ఆగం..
- కూలి పనులకు వెళ్తున్న ప్రజలు
- మందకొడిగా సాగుతున్న సర్వే

పేరు.. కులం.. కుటుంబ సభ్యుల
వివరాలు, ఆధార్ అయితే ఓకే.
మా ఆస్తులు, అప్పుల లెక్క ఎందుకు?
మీరేమైనా తీర్చుతారా..?
రైతు బంధు ఇవ్వడం లేదు కదా..
భూమి వివరాలు ఎందుకు..?
బ్యాంక్ డీటెయిల్స్ ఇవ్వం.
కారు ఉంటేంది.. బండి ఉంటేంది..
గవర్నమెంట్ ఇచ్చిందా..?
మేం ఏ పార్టీలో ఉంటే ఏంది..
ఆ ముచ్చట ఎవరైనా పబ్లిక్ చేస్తరా..?



మా పర్సనల్ విషయాలు చెప్పి.. బయటపడమంటరా అంటూ సర్వేకు వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రశ్నలు అడగాల్సిన ఎన్యూ మరేటర్లకు ఎదురు ప్రశ్నలు వస్తుండడంతో తలలు పట్టుకుంటున్నారు. దీనికి తోడు సర్వేపై ప్రజల్లో అనేక అపోహలు సైతం నెలకొన్నాయి. ఏ వివరాలు చెబితే ఏ సంక్షేమ పథకం మిస్ అవుతుందో.. దేనికి అనర్హులంటారోననే భయంతో ప్రజలు పూర్తి వివరాలు ఇవ్వడం లేదు. ఇదిలా ఉంటే మధ్యాహ్నం నుంచి సర్వే స్టార్ట్ అవుతుండడంతో గ్రామాల్లో సర్వే వేగంగా సాగడం లేదు. కూలీ పనులకు వెళ్తుండడంతో డోర్ లాక్ ఉంటోంది. దీంతో ఎన్యూమరేటర్లు రోజు టార్గెట్‌లో పావు వంతు కూడా పూర్తి చేయడం లేదనేది సమాచారం. అయితే మధ్యాహ్నం సర్వేతో ఇబ్బందులపై ఉపాధ్యాయులూ త్వరలోనే నిరసనకు దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి కుల గణన సర్వేలో ఆస్తులు వివరాలు ఎందుకు సేకరిస్తున్నారనే అనుమానాలు ప్రజలను వెంటాడుతున్నాయి.

# బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య

**బాసర, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో తీవ్ర విషాద సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసు కుంది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ ఏరియాలోని మున్సిపల్ 7 వార్డ్ తిరుమల కాలనీకి చెందిన పూరి రవీందర్-ఉజ్వల దంపతుల కూతురైన స్వాతి ప్రియ బాసర ట్రిపుల్ ఐటీలో పియుసి ద్వితీయ సంవత్సరం చదు వుకుంటుంది. ఆదివారం అర్ధరాత్రి స్వాతి ప్రియ(18)హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని సూసైడ్ చేసుకుంది. ఇటీవల ట్రిపుల్ ఐటీ బాసర నుంచి దసరా దీపావళి పర్వదినాల సమయాల్లో కూడా స్వాతి ప్రియ ఆర్మూర్‌లోని పెర్కిట్‌కి వచ్చి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉందని, వారి కుటుంబం ఇటీవల కొనుగోలు చేసిన స్కూటీపై కూడా స్వాతి ప్రియ డ్రైవింగ్ చేసిందని ఆ ఏరియా కాలనీవాసులు తెలిపారు. కానీ స్వాతి ప్రియ ఇంటికి తాళం వేసి ఉండటంతో పూర్తి వివరాలు తెలియలేదు. వ్యక్తిగత కారణాలతో విద్యార్థిని స్వాతి ప్రియ ఆత్మహత్య చేసుకున్నట్లు ట్రిపుల్ ఐటీ యంత్రాంగం తెలిపింది. విద్యార్థిని స్వాతి ప్రియ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

**విద్యార్థిని మృతదేహం భైంసాకు తరలింపు**

బాసర ట్రిపుల్ ఐటీలో సోమవారం ఉదయం పియుసి-2 చదువుకుంటున్న ఆర్మూరు ప్రాంతానికి చెందిన విద్యార్థినిస్వాతి ప్రియ ఆత్మహత్య చేసుకుంది. వెంటనే మృతదేహాన్ని ముందుగా ట్రిపుల్ ఐటీలోని ఆస్పత్రికి తరలించారు. వెంటనే ట్రిపుల్ ఐటీ అంబులెన్స్‌లో విద్యార్థిని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.







### నా కూతుర్ని కళాశాల అధికారులే చంపారు.. తల్లి పూరి ఉజ్వల

ఉదయం నుండి కళాశాల అధికారులతో తమ కూతురి ఆత్మహత్య విషయమై చర్చలు జరిపిన తమకు కళాశాల అధికారులు ఎటువంటి సరైన సమాధానం ఇవ్వలేదని అన్నారు. తన కూతురి మరణానికి కళాశాలలోని కొందరు అధికారుల ముఖ్యపాత్ర అయుండొచ్చని తల్లి పూరి ఉజ్వల ప్రధాన గేటు వద్ద విలేకరులతో అన్నారు. ఉదయం ఫోన్లో సంతోషంగా మాట్లాడి బ్రేక్ ఫాస్ట్ చేయడానికి వెళుతున్నాను మమ్మీ అని చెప్పి ఆత్మహత్య చేసుకోవడానికి ఎలా వెళుతుందని ఆమె ప్రశ్నించారు. తను ఆత్మహత్య చేసుకున్న అనంతరం అక్కడే సూసైడ్ నోట్ లభించిందని చెప్పిన అధికారులు ఇప్పటి వరకు తమకు ఆ సూసైడ్ నోట్ చూపించలేదని ప్రశ్నించారు. ఇది కల్పితమేనని తన కూతురి పై కక్షతో అందులోని అధికారులు చంపి ఉంటారని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. తన కూతురి మరణం పై స్థానిక కళాశాల అధికారుల ప్రమేయం ఉందని ఈ మేరకు కలెక్టర్కు, ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తండ్రి రవీందర్ తెలిపారు.



### ఏబీవీపీ నాయకుల పై లాఠీ ఛార్జ్.. ఒకరి పరిస్థితి విషమం..

బాసర ట్రిపుల్ ఐటీలో స్వాతి అనే విద్యార్థిని ఉదయం ఆత్మహత్య చేసుకోగా వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే ఈ వ్యవహారం పై విద్యార్థుల సంఘం ఏబీవీపీ నాయకులు బాసర ట్రిపుల్ ఐటీని ముట్టడి చేయగా కళాశాల పోలీసు ఉన్నతాధికారి ఆజ్ఞ మేరకు సెక్యూరిటీ సిబ్బంది కర్రలతో ఏబీవీపీ నాయకుల పై దాడికి పాల్పడ్డారు. ఇందులో కొందరు గాయాల పాలవ్వగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. తల పగిలి పరిస్థితి విషమంగా ఉన్న ఏబీవీపీ నాయకుడు దాదాపు గంటపాటు కళాశాల ప్రధాన ద్వారం ముందే ఉన్నా ఏ ఒక్కరు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

## ఉర్దూ భాషాభివృద్ధికి కృషి

**కవి సమ్మేళనంలో ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్**

**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**



ఉర్దూ భాషాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని భజరంగ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ముషాయిరా, ఉర్దూ కవి సమ్మేళన కార్యక్రమానికి కంది ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. అనంతరం వివిధ ప్రాంతాలనుండి నుండి వచ్చిన ప్రముఖ ఉర్దూ కవులు తమ షాహీరీలను చదవి వినిపించారు. కంది శ్రీనివాస రెడ్డికూడా ఒక షాహిరి చదివి సభికులతో పాటు ప్రేక్షకులను ఉత్సాహ పరిచారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కంది తెలిపారు. మైనారిటీల కు తాను ఎల్లవేళలా సహకరిస్తానని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం ప్రతీ సంవత్సరం ఏర్పాటు చేయాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో కిజర్ పాషా, ఎం.ఏ కయ్యుమ్, ఎం.ఏ షకీల్, మొహమ్మద్ రఫీక్, షేక్ ఖాలీద్, నూర్ ఖాన్, సయ్యద్ షౌకత్ అలీ, సయ్యద్ షాహిద్ అలీ, ఫయాజ్ షామా, షేక్ ఖలీం, సలీం, నదీమ్, అతిక్ ఉర్ రహమాన్, ఉమేర్,తలా చౌష్, అఖిమ్, కర్మ, అజిజ్, షేక్ నసీర్, బుర్ల శంకరయ్య, దాసరి ఆశన్న, భరత్ శ్రవణ్ నాయక్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత....

**దండేపల్లి నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ంబ్బెనపల్లి గ్రామానికి చెందిన కట్ట హనుమయ్య కుమారుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉండడంతో తాజా మాజీ సర్పంచ్ కందుల కళ్యాణి అశోక్ సమాచారం ఇవ్వడంతో సోమవారం దండేపల్లి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కట్ట హనుమయ్యకు 5000 వేలరూపాయలు అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కట్ట వెంకటేష్..బుర్ర శ్రీనివాస్.. ఫౌండేషన్ అధ్యక్షుడు చెన్నవేని భానుప్రసాద్.. ప్రధాన కార్యదర్శులు నవీన లక్ష్మణ్.. అల్లంల కుమారస్వామి యాదవ్.. దండేపల్లి లైన్‌ఇన్స్పెక్టర్.. లక్ష్మణ్.. కిష్టయ్య. సుదర్శనలు పాల్గొన్నారు.

## బాలికల కళాశాల ప్రారంభం

**ముథోల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

గత పాలకుల నిర్లక్ష్యవంతో నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌కు మంజూరు అయిన మహాత్మా జ్యోతిబాబులే జూనియర్ కళాశాల హాస్టల్‌కు సౌకర్యంలు లేవన్న సాకుతో నిర్మల్ జిల్లా కేంద్రంకు గతంలో తరలించారు. ఇటీవల మహాత్మా జ్యోతి బాబులే హాస్టల్‌ను ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తనిఖీ చేశారు. దీంతో ఇక్కడ ఉండాల్సింన జూనియర్ కళాశాలను నిర్మల్‌కు తరిలించారని స్థానిక నాయకులు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మహాత్మా జ్యోతిబాబులే బాలికల జూనియర్ కళాశాల కు అవసరమైన ఏర్పాట్లను వెంటనే చెప్పట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అయితే స్థానిక మహాత్మా జ్యోతిబాబులే పాఠశాల హాస్టల్ పక్కన ప్రైవేటు భవనంను అద్దెకు ఇచ్చే విధంగా భవన యజమానిని ఒప్పించారు. పలు ఏర్పాట్లను స్థానిక నాయకులు దగ్గర ఉండి పలు మార్లు పరిశీలించారు. దీంతో ఎట్టకేలకు జ్యోతి బాపులే జూనియర్ కళాశాలను సోమవారం ప్రారంభించారు.



## అబుల్ కలాం అజాద్ అడుగుజాడల్లో నడవాలి



**ఉట్నూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

స్వాతంత్ర సమర యోధుడు భారత రత్న మౌలానా అబుల్ కలాం అజాద్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మౌలనా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీజీతో కలసి అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారన్నారు. దేశం కోసం వారు అందించిన సేవలు మరువలేనివన్నారు. నేటి యువత అయన చూపిన మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సెకండ్ ర్యాంక్ వచ్చింది.. జాబ్ మాత్రం రాలే..!

**కుభీర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

డీఎస్సీ - 2024 స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జీటీ విభాగంలో నిర్మల్ జిల్లా సెకండ్ ర్యాంక్ సాధించిన తనకు 1:1 కౌన్సెలింగ్‌కి పిలవలేదని, ఉద్యోగం రాలేదని కుభీర్ మండలం చాత గ్రామానికి చెందిన బాధితుడు చందుల వీరేష్ వాపోతు న్నారు. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్పెషల్ ఎడ్యుకేషన్ లో టీచర్ ట్రైనింగ్ కోర్స్ 2012 సంవత్సరంలో హైదరాబాద్‌లో పూర్తి చేసి, దానికి అనుబంధ ఆరు నెలల కోర్స్ బెంగుళూరు చేశానని, దాదాపు గత 10 సంవత్సరాలుగా స్పెషల్ పిల్లలకి కుబీర్ మండలంలో విద్యను బోధిస్తున్నానన్నారు. అయితే రీసెంట్‌గా 2024 డీఎస్సీలో నిర్మల్ జిల్లాలో స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టు దాదాపు 20 కి పైగానే వున్న దీంట్లో జిల్లాలో రెండో ర్యాంక్ సాధించిన ఉద్యోగం రాలేదన్నారు. ఎలాంటి సమాచారం లేకుండా 1:1 సెలెక్టడ్ లిస్ట్ పెట్టకుండానే ఈ 2 వ తేదీన సాయంత్రం 6 గంటలకు పిలిచి 9 గంటల రాత్రి వరకు కౌన్సిలింగ్ నిర్వహించి, పోస్టింగ్ అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారని వాపోతున్నారు. అయితే 1:3 సెలెక్ట్ అయి నెల 29న వెరిఫికేషన్ డీఎస్సీ గైడ్లైన్స్ ప్రకారం హాజరయ్యానని, వెరిఫికేషన్లో తనకు రీమార్క్స్ ఏమి రాయలేదని కానీ 1:1 కి లిస్టులో జాబ్ రాలేదన్నారు. అయితే కొందరికి ఒరిజినల్స్ లేకుండానే డైరెక్ట్ గా కౌన్సిలింగ్, పోస్టింగ్ ఇచ్చారని, స్పీచ్ తెరపి టెక్నీషియన్‌కి స్పెషల్ ఎడ్యుకేటర్‌గా పోస్టింగ్ ఇచ్చారని ఆరోపిస్తున్నారు.

### సేమ్ క్వాలిఫికేషన్ కి వేరే జిల్లాలో పోస్టింగ్...

పోస్టుకు కావలసిన క్వాలిఫికేషన్ తగదన్న కారణం చూపుతూ కౌన్సెలింగ్ కు పిలవలేదని కారణం చెబుతూ అధికారులు వాపోతున్నారని విరేష్ వాపోతున్నారు. నవంబర్ 2న 1:1 లిస్ట్ పెట్టకుండానే, పోస్టింగ్, అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడంతో రెండవ ర్యాంక్ సాధించిన వీరేష్ కి సమాచారం అందివ్వలేదని, అదే నైట్ కి వెళ్లి సంబంధిత అధికారికి అడగగా నీ క్వాలిఫికేషన్ క్లారిఫికేషన్ తీసుకొని నీకు రేపు అప్పాయింట్ ఇస్తామని తెలిపారని, తీరా ఇప్పటికీ ఏ సమాచారం ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. తనతో చదివిన వారికి వేరే జిల్లాలలో ఇదే విద్యార్హతలు వుండగా, ప్రస్తుతం వారికి పోస్టింగ్ ఇచ్చినప్పటికీ ఇక్కడ మాత్రం క్వాలిఫికేషన్‌పై క్లారిఫికేషన్ తీసుకుంటామంటున్నారని వాపోతున్నారు. జిల్ల కలెక్టర్ చొరవ చూపిరి వెరిఫికేషన్ పెట్టి న్యాయ బద్దంగా పోస్టింగ్లు జరగాలని వీరేష్ కోరుతున్నారు.



## గ్రహ్మణమొర్రి శిబిరానికి స్పందన

**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

రిమ్స్‌లో డైస్ ఆధ్వర్యంలో ఏవీఆర్ డెంటోఫేషియల్ ఆస్పత్రి ఆధ్వర్యంలోనిర్వహించిన ఉచిత గ్రహ్మణమొర్రి వైద్య శిబిరానికి స్పందన లభించింది. సోమవారం ఈ శిబిరాన్ని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ సందర్శించారు. పరీక్ష విధానం, రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన విజయ్ కుమార్ చిన్నారులను పరీక్షించి అవసరమైన వారికి సర్జరీ కోసం రేఫర్ చేశారు. గ్రహణమొర్రితో బాధపడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా నిర్వహించే శిబిరాలను వినియోగించుకోవాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి డైస్ కేంద్రంలో ఉచితంగా వివిధ వ్యాధులకు ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తారన్నారు. ఉచితంగా ఇలాంటి శిబిరాలను సద్వియోగం చేసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ కోరారు. ఎలాంటి ఖర్చులు లేకుండా అవసరమైన సర్జరీలు చేస్తారన్నారు. కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్, ప్రొగ్రామ్ అధికారి డాక్టర్ వైసీ శ్రీనివాస్, డైస్ ఇన్చార్జీ మెనేజర్ రాధిక, ఫీజియోథెరపిస్టు నాగర్జున, సైకియార్టీస్ డాక్టర్ అధిత్య ఉన్నారు.

## జాతీయ విద్యాదినోత్సవం



**బోథ్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని షాదీఖానాలో మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఆజాద్ సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం పలు పాఠశాల విద్యార్థులకూ నోట్ బుక్స్, పెన్, పెన్సిల్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అజార్ ఖాన్, షేక్ షాకీర్, ఇర్షద్,అబ్రార్, నాసర్ అహ్మద్, జావీద్, ఇమ్రాన్, జుబైర్, ముఫీజ్, హాసీబ్, మున్సిఫ్, జంషీద్, అబుద్, కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ ఎమ్మెల్యే అనిల్

**ఇచ్చోడ, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని ఎల్లమ్మ గూడ గ్రామం నుంచి సిరికొండ మండలంలోని జెండగుడా గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికిమంగళవారం రోజున ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయి రూ. 2 కోట్ల 50 లక్షలతో నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం కేసీఆర్ మారుమూల గ్రామాలకు కూడా డాంబర్ రోడ్లు ఉండాలనే ఉద్యేశంతో జెండాగుడా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం చేశారని అన్నారు. ఎల్లమ్మ గూడ గ్రామంలో పర్యటించారు.



## మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### జిల్లా కేంద్రంలో కార్మికుల నిరసన




**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ పరిధిలో పని చేసే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశార. సోమవారం మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ.. కరోనా కాలంలో మున్సిపల్ కార్మికులను సేవలను కొనియాడిన గత బీఆర్ఎస్ వారి సమస్యలు పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కార్మికుల కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా ఎలాంటి చర్య లేదన్నారు. మున్సిపల్లో పని చేసే ప్రతి కార్మికుడిని ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించడంతో పాటు ప్రతి నెల 5లోపు వేతనాలు, ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు.

## కార్తీక సమాస పూజల్లో కలెక్టర్

**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ మార్వాడి పంచాయతీ భవన్ ధర్మశాలలో సోమవారం కార్తీకమాసం సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.




# సమగ్ర సర్వేను పకడ్బంటీగా చేయాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా







**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్న పలు గ్రామాలు బోథ్ మండలం లోని కౌట (బి), బోథ్ మండల కేంద్రం, కౌట (బి)లోని మండల ప్రాథమిక పాఠశాల లో నిర్వహిస్తున్న ఓటరు నమోదు కార్యక్రమం, మునిసిపాలిటి లోని న్యూ హౌసింగ్ బోర్డ్ వార్డ్ నెంబర్ 12 లలో జిల్లా పాలనాధికారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆదివారం సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును, స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటరు నమోదు కార్యక్రమం ను ఆకస్మికంగా పర్యటించి పరిశీలించారు. జిల్లా మావల న్యూ హౌసింగ్ బోర్డ్ గ్రీన్ వల్లే వార్డ్ నెంబర్ 12 లో నీ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో స్వయంగా ఇంటి యజమాని నుండి సమాచారాన్ని సేకరించి ఫారం లో నమోదు చేయించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు, సర్వే చేసే ఎన్యుమటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, విధులలో ఎలాంటి అలసత్వం వహించకుండ ఫారం లో ఉన్న అంశాలను ఒకటి కి రెండు సార్లు చదువుకొని తప్పులు దొర్లకుండా సర్వే నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందనీ పారదర్శకంగా ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకెళ్లాలని, సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఆన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ అధికారులు సిద్ధంగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఓటరు నమోదును పరిశీలించారు. అనంతరం మున్సిపల్ పరిధిలో స్థానిక మావల న్యూ హౌసింగ్ బోర్డ్ గ్రీన్ వల్లే వార్డ్ నెంబర్ 12లోని ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో స్వయంగా ఇంటి యజమాని నుండి సమాచారాన్ని సేకరించి ఫారంలో నమోదు చేయించారు. సర్వే సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా తెలియకపోతే ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకొని కొట్టివేతలు లేకుండా పూరించాలనీ ఆదేశించారు. కలెక్టర్ వెంట. తహశీల్దార్ శుభాష్ చందర్ , ప్రత్యేక అధికారి జావిద్, మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు, ఎంపిడిఓ, పంచాయితి సెక్రటరీ పాల్గొన్నారు.



## మల్లికార్జున ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

**ఇచ్చోడ, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

కార్తీక సోమవారం కావడంతో ఇచ్చోడ మండలం సిరిచెల్మ గ్రామంలోని పురాతన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. కార్తీక సోమవారం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు కోనేరులో స్నానాలు ఆచరించి దీపారాధన చేసి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. కాగా స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శ్రీ మల్లికార్జున ఆలయంలో శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు. అలాగే శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శివనామ స్మరణతో మార్మోగింది. ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.



విలేకరులు కావలెను

ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.

ఆదిలాబాద్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను

ఆదిలాబాద్ రూరల్, జైనాథ్, గుడిహత్నూర్, మావాల, సిరికొండ, నేరడిగొండ బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, తాంసి, భీంపూర్ తలమడుగు, బేల

ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition

ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
మంచిర్యాల జిల్లా వార్తలు
TELANGANA TELUGU DAILY

# కుటుంబ సర్వేలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి

ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
క్షేత్ర స్థాయిలో సర్వేను పరిశీలించిన కలెక్టర్



**మంచిర్యాల, బ్యూరో, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 5, 27 వార్డులలో సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయిందని, ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్‌లో పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.



సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత ముఖ్యం..

**జన్నారం, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జన్నారం ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ ఉమా శ్రీ సూచించారు. సోమవారం జన్నారం మండలంలోని చింత గూడ సబ్ సెంటర్ పరిధిలో ఉన్న దొంగపల్లి, అల్లీ నగర్ గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, భీమ్రావు జన్నారం ప్రభుత్వ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**దండేపల్లి, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలోని ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం చింతపల్లి, ముత్యంపేట్, తానిమడుగు, ఐకెపి మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుగ లక్షెట్టిపేట మార్కెటింగ్ చైర్మన్ ప్రేమ్ చంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి తహసీల్దార్ సంధ్యారాణి, బ్రహ్మయ్య, గ్రామస్తులు, ఆయా సెంటర్ల సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ఐను కలిసిన రేషన్ డీలర్లు



**తాండూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
మండలంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా ఇటీవల బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలను స్వీకరించిన ఆర్ఐ అజాజోద్దీన్‌ను తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం మండల రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్ అధ్యక్షులు తోగరి రమేష్, ఉపాధ్యక్షులు శంకరయ్య, సత్యనారా యణ, హేమలత, భీమయ్య, కమలాకర్, కనకలక్ష్మి, అన్వేష్ ఉన్నారు.

## సీహెచ్‌పీని సందర్శించిన జీఎం

**బెల్లంపల్లి, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలోని సీహెచ్‌పీని సోమవారం కార్పొరేట్ క్వాలిటీ జీఎం రవికుమార్ సందర్శించారు. ఏరియా జీఎం శ్రీనివాస్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి క్వాలిటీకి సంబంధించిన విషయాలని సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు ఇచ్చారు. నాణ్యతాపరమైన విషయాలను అధికారులకు సవివరంగా చెప్పారు. అనంతరం జీఎం శ్రీనివాస్ ఆయనకు పూల మొక్క బహూకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు.



## శాంతిఖని గనిలో మైసమ్మతల్లికి ప్రత్యేక పూజలు



**బెల్లంపల్లి, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
సోమవారం రోజున బెల్లంపల్లిలోని శాంతిఖని గని షాఫ్ట్ ఆవరణలోని మైసమ్మ దేవాలయం తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిలో ఉదయం నుండి అభిషేకం, గణపతి పూజ, కలశ స్థాపన మరియు అమ్మవారి చండీ హెూమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఇంచార్జి జీఎం రాందాస్, ఎస్ ఓ టు జీఎం విజయప్రసాద్, ఏరియా ఇంజనీర్ వెంకట రమణ, ప్రాజెక్టు అధికారి అబ్దుల్ ఖాదిర్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, రక్షణ అధికారి పి.రాజు, పిట్ ఇంజనీర్ విద్యాసాగర్, ఇంజనీర్ రాం సాగర్, అండర్ మేనేజర్లు సంతోష్, నాగ వర్ధన్, పూర్ణ చందర్, గని సంక్షేమ అధికారి ఆర్. సత్యనారాయణ, ఏఐటీయుసీ పిట్ కార్యదర్శి తిరుపతి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు అన్ని యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**జన్నారం, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని ఇందనపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1998-1999 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు జాడి రాజన్న, మోహన్, శ్రీనివాస్ లను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో ఒకే చోట కలుసుకున్న వారందరి ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి శివకుమార్, సిద్దల జగదీశ్వర్, చంద్ర గౌడ్, సిహెచ్ శ్రీనివాస్, కవిత, నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..

**మంచిర్యాల, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో ఎన్నో వినూత్న ఆవిష్కరణలతో విద్యాభివృద్ధికి కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్‌జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని సమీ కృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ విద్యా వ్యవస్థకు ఆజాద్ అందించిన సేవలను గౌరవించుకుంటూ ఆజాద్ జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ఐ.ఐ.టి.లు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల స్థాపనకు విశేష కృషి చేశారని, జాతిపిత మహాత్మాగాంధీ వెంట నడిచిన ముఖ్యులలో ఆజాద్ ఒకరన్నారు. హిందూ- ముస్లిం మధ్య శాంతియుతంగా ఒక తాటిపైకి తీసుకురావడంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. మహనీయుల ఆచరించి సన్మార్గాలను యువత అనుసరిస్తూ దే శాభివృద్ధికి దోహదపడాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



**మంచిర్యాల, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ - హైదరాబాద్ పరిధిలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17వ తేదీ ఉదయం, మధ్యాహ్నం, 18వ తేదీ ఉదయం 3 విడతలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 15 వేల 38 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా సుందర్, బెల్లంపల్లి ఏ.ఆర్. ఎ.సి.పి., ప్రాంతీయ సమన్వయకర్తగా నరేందర్ రెడ్డిలను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయో మెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల నియామకం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య, పోలీసు సిబ్బంది, త్రాగునీరు, మూత్రశాలలు, కనీస వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదని, హాల్‌టికెట్ వెరిఫికేషన్ కొరకు మహిళ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గం.ఎల వరకు పరీక్ష కేంద్రంలోనే ఉండాలని, పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్ళవచ్చని తెలిపారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
మంచిర్యాల జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
మంచిర్యాల, నస్పూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్, చెన్నూరు, బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు, భీమిని, నెన్నెల, వేమనపల్లి, భీమారం, కోటపల్లి, జైపూర్, మందమర్రి, జన్నారం
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# సమగ్ర సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

## -ఉమ్మడిజిల్లా ప్రత్యేకాధికారి కృష్ణ ఆదిత్య



**కాగజ్‌నగర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి కులగణ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఉమ్మడిజిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో సర్వే నిర్వహిస్తున్న సిబ్బందిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండాచూడాలన్నారు. కలెక్టర్ వెంకటేష్‌దోత్రే మాట్లాడుతూ సమగ్ర సర్వేలో ఎన్యుమరేటర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వేలో అధికారులు సమన్వయంతో పని చేసి సర్వే ప్రక్రియకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ తగిర చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. అంతే గాని సర్వే విషయంలో అజాగ్రత్తగా వ్యవ హరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గురుకులా లను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తహసీల్దార్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య పాల్గొన్నారు.

## తరలొచ్చి..సమస్యలు విన్నవించి



**ఆసిఫాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. దహేగాం మండలం దేవాజిగూడెం గ్రామానికి చెందిన సిద్ధం శ్రీహరి తన పేరిట ఉన్న భూమి తన ఆధీనంలో ఉండగా ఆన్ లైన్ లో ఇట్టి భూమిని తనకు విక్రయించిన వారి పేరిట చూపుతోందని, సవరించాలని, ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన హివారే సాయికుమార్ నిరుపేద అయిన తనకు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉపాధి కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని, చింతల మానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన ఖోబ్రగడే గంతిదాస్ మండలంలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన దుర్గం శాంత తాను కాగజ్ నగర్ లోని ఈ ఎస్ ఐ ఆసుపత్రిలో గత 10 సంవత్సరాలుగా స్టాప్ నర్సుగా పని చేశానని, తనను కారణంగా తొలగించినందున తనకు న్యాయం చేయాలని, కెరమెరి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బి. గోపాల్ తనకు పెండింగ్ వేతనం ఇప్పించాలని, చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన కావుడే భీమయ్య తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరుతూ పలువురు దరఖాస్తులు చేసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలన్నారు.

## ఆజాద్ అందించిన
# సేవలు మరువలేనివి
### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఆచరించిన జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం అబ్దుల్ కలాం జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఎన్నో వినూత్న సంస్కరణలతో విశిష్ట సేవలు అందించారని, విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు కృషి చేశారని గుర్తు చేశారు. దేశంలో విద్యారంగ అభివృద్ధికి అహర్నిశలు పాటు పడ్డారని, దేశానికి ఆజాద్ అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమాదేవి, జిల్లా పంచా యతీ అధికారి బిక్షపతి గౌడ్, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సజీవన్ పాల్గొన్నారు.

## వేతనాల కోసం ఎంపీడీవో
# కార్యాలయం ఎదుట నిరసన

**బెజ్జూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

వేతనాల కోసం ఏడు నెలలుగా ఇబ్బంది పడుతున్న తమను పట్టించుకోవడం లేదని బెజ్జూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు వసంత్, శంకర్, మొండి రమేష్, ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బెజ్జూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు చెత్త ట్రాక్టర్తో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు నిరసన తెలిపారు. తాము పని చేస్తున్నా వేతనాలు ఇవ్వడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బెజ్జూరు గ్రామపంచాయతీలో 9 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. ఏడు నెలలుగా వేతనాలు లేక తాము ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే తమ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎంపీడీవో ఎంపీడీవో గౌరీ శంకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి తుకారాంను సంప్రదించగా, వేతనాలు ఇవ్వాల్సింది వాస్తవమేనని, గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారి లేనందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు. రెండు నెలల వేతనాలు మంజూరై ఉన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రెండు రోజుల్లోగా పరిష్కరిస్తామని ఎంపీడీవో కార్మికులు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**కాగజ్‌నగర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పట్టణంలో సిర్పూర్ నియోజకవర్గం లోని అయా మండలలకు చెందిన 16మంది లబ్ధిదారులకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం జిల్లా మాజీ ఇంచార్జి జడ్పి చైర్మన్ కోనేరు కృ ష్ణారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల అనారొగ్యలతో బాదపడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో డబ్బులు అప్పు చేసి వైద్యం చేసుకున్న రోగులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎన్నికల ఇన్‌చార్జీ శ్రీశైలం

**బెజ్జూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఉప రిటర్నింగ్ అధికారి ధోని శ్రీశైలం అన్నారు. బెజ్జూర్ మండల కేంద్రంలో సోమవారం బిజెపి పార్టీ సమస్త గత ఎన్నికలు నిర్వహణలో భాగంగా రాష్ట్ర బిజెపి పార్టీ, జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొత్తపెల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు ఎన్నికల ఇన్చార్జి ఎలుముల మల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధోని శ్రీశైలం మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఈ విషయాన్ని ప్రజలకు వివరించి బిజెపి అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు సైనికుల పనిచేయాలన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే హరీష్ బాబు అభివృద్ధి కోసంకృషి చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని దీంతో అభివృద్ధి కొంటుపడుతుందన్నారు. బిజెపి కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం సభ్యత్వ నమోదు ముందుండాలని ప్రతీ కార్యకర్త 100 మందిని సభ్యత్వ నమోదు చేసినట్లయితే క్రియాశీల సభ్యత్వం పొందే అవకాశం ఉంటుందన్నారు. సభ్యత్వం చేసిన కార్యకర్తలకు పార్టీలో గౌరవం పదవులు దక్కే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జీ మల్లయ్య, సుధాకర్, రావు, శంకర్, నోహర్ గౌడ్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
కుమ్రంభీం జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
సిర్పూర్(టి), చింతలమానేపల్లి, కౌటాల, పెంచికల్‌పేట్, సిర్పూర్, దహేగాం, నార్నూర్, గాదిగూడ, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు),లింగాపూర్, తిర్యాణి, వాంకిడి, రెబ్బెన
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రభాత సమాచారం Digital Edition
నిర్మల్ జిల్లా వార్తలు
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్న కలెక్టర్
- సర్వే సిబ్బందితో మమేకమైన ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తున్న కలెక్టర్ అభిలాష..



**నిర్మల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరుపై ప్రత్యేక అధికారులు, ఎంపీడిఓలు, సూపరవైజర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తయినందున కుటుంబ సభ్యుల సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలో పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్మిత నమూనాలు స్పష్టంగా నమోదు చేయాలని, సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు క్షేత్ర స్థాయిలో సర్వే ను పరిశీలించాలని సూచించారు. సర్వేలో భాగంగా ప్రజల నుంచి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల తదితర నిర్దేశిత వివరాలను సేకరించలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సర్వేను పూర్తిచేసిన ఇండ్లకు సంబంధించి వివరాలను మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2,31,286 కుటుంబాలకు గాను 33590 కుటుంబాల సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు అందజేయాలన్నారు. ఎన్యుమరేటర్లు సమయానికి తమకు కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాకులోకి చేరుకొని సర్వే నిర్వహించాలన్నారు. సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, ఎన్యుమరెటర్లు నిర్వహించిన సర్వేలోని 20 శాతం వివరాలను ర్యాండంగా పరిశీలించాలని సూపర్ వైజర్లను ఆదేశించారు. సిపిఓ జీవరత్నం, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి లు, జెడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ముధోల్ అభివృద్ధిలో భాగస్వాములు కండి



**ముధోల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
ముధోల్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఇరిగేషన్, అభివృద్ధిలో ఆయా పార్టీల నాయకులు భాగస్వామ్యం కావాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. నియోజకవర్గం కేంద్రమైన ముధోల్లో సోమవారం మహాత్మ జ్యోతిబాపూలే బాలికల జూనియర్ కళాశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్య, వైద్యం, ఇరిగేషన్, అభివృద్ధిలో రాజకీయాలకు చోటుండొద్దని ఆయన హితవు పలికారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలని సూచించారు. ముధోల్ అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. త్వరలో ముధోల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు కానున్నట్లు ఆయన చెప్పారు. తన చివరి రక్తం బొట్టు వరకు ముధోల్ నియోజక అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముధోల్ లో త్వరలో మహిళా డిగ్రీ కళాశాల మంజూరు కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కష్టాలను గుర్తు చేసుకుంటూ, విద్యార్థులు చదువుల్లో ముందు కెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ అమృత,మండల బిజెపి అధ్యక్షుడు కోరిపోతన్న, మున్నూరు కాపు సంఘం తాలుకా అధ్యక్షుడు రోల్ల రమేష్, నాయకులు నర్సాగౌడ్, తాటివార్ రమేష్, శ్రీనివాస్, సప్పటోల్ల పోతన్న,దేవోజీభూమెష్, జీవన్, మోహన్, దత్త్రాద్రి, నిమ్మ పోతన్న పాల్గొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**నిర్మల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలకు మహనీయుల చరిత్రను అందించిన వారిమవుతామన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లాలోని పాఠశాలల్లో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించడంతో పాటు విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్‌సింగ్, జీవరత్నంపాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సారంగాపూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హదీ అన్నారు సోమవారం మండలం లోని ప్యారమూర్, తాండ్ర(జి), కంకెట, గ్రామాల్లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తెచ్చి విక్రహించి మొదటి రకానికి క్వింటాలుకు రూ.2320/- రెండవ రకానికి రూ.2300/- మద్దతు ధర పొందాలన్నారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం



**నిర్మల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని చించోలి ప్రాంతంలో గల మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ పాఠశాలలో తన వంతుగా నూతన గ్రంధాలయం ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం మైనార్టీల సంక్షేమ దినోత్సవం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. స్వతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను నవ సమాజం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు విద్యా వైజ్ఞానిక రంగాలలో రాణించేందుకు ప్రణాళిక బద్ధమైన రీతిలో కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎంఎ మతిన్,శేఖ్ సలీం, కలాం గుణం ఎడ్యుకేషన్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్, పాఠశాల ప్రిన్సిపల్ జాదవ్ రాకేష్,ఏపీజే అబ్దుల్ కలాం సొసైటీ అధ్యక్షులు మహమ్మద్ అజహర్ ఓద్దీన్, ఏక్తా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శేఖ్ ముజాహిద్, కలాంగుణం సొసైటీ బాధ్యులు శేఖ్ షాదుల్లా హుస్సేన్ మహమ్మద్ ఇంతియాజ్, షకీల్ అహ్మద్ పాల్గొన్నారు.

## జాతీయ విద్యా దినోత్సవానికి జిల్లా విద్యాధికారి డుమ్మా..!

**నిర్మల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మక తీసుకొని నిర్వహిస్తున్న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలలో నిర్వహించిన అధికారిక కార్యక్రమాలలో నిర్మల్ జిల్లా విద్యాధికారి,మైనార్టీల సంక్షేమ అధికారి హాజరు కాకపోవడం పట్ల కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్, ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ పాషా, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ బిన్ అలీ, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు శేఖ్ షకీల్ అహ్మద్, కోశాధికారి శేఖ్ షాదుల్లా హుస్సేన్, మండల అధ్యక్షులు సయ్యద్ బషీర్ లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి పాల్గొని ఇతర కార్యక్రమాలలో పాల్గొనక పోవడం బాధాకరమని చెప్పారు.

విలేకరులు కావలెను
ప్రజా సమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలుగులో రాయగల సమర్థత సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు..
ప్రభాత సమాచారం మీకు సరైన వేదిక.
నిర్మల్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో రిపోర్టర్లు కావలెను
నిర్మల్ సిటీ, సోన్, లక్ష్మణచాంద, దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి)
సారంగాపూర్, ఖానాపూర్, మామడ, కుంటాల
కుభీర్, బాసర, తానూర్, లోకేశ్వరం, పెంబి, దస్తూరాబాద్
ప్రభాత సమాచారం ఆదిలాబాద్ Digital Edition
ఆసక్తి ఉన్నవారు
9440977660, 9110718194
నెంబర్‌కు ఫోన్ చేసి, వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



## హత్య కేసులో నిందితుడి అరెస్టు

**చెన్నూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
చెన్నూర్ మండలంలోని ముత్తరావుపల్లి గ్రామానికి చెందిన పైడి మల్లయ్య హత్య కేసులో నిందితుడు జాడి భూమయ్యను అరెస్టు చేసినట్లు జైపూర్ ఏసిపి వెంక టేశ్వర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పైడిపల్లి మల్లయ్య కుమారుడు రాజశే ఖర్ భూమయ్య భార్యతో అక్రమ సంబంధం పెట్టుకుని ఆమెతో హైదరాబాదులో సహజీవనం చేస్తున్న విష యాన్ని దృష్టిలో పెట్టుకొని వారిద్దరిని చంపాలని హైదరాబా దులో గాలింపు చేసినప్పటికీ వారి ఆచూకీ తెలియకపోవడంతో తండ్రిని చంపితే కొడుకు గ్రామానికి వస్తాడని ఉద్దేశంతో ఈ నెల 9వ తేదీన బహిర్భూమికి వెళ్లిన మల్లయ్యను పథకం ఎ ప్ర కారం హత్య చేసినట్లు ఆయన తెలిపారు. నిందితుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నేరస్తుని చాకచక్యంగా అరెస్టు చేయడంలో పాల్గొన్న పట్టణ సీఐ రవీందర్,ఎస్సై సుబ్బారావు కానిస్టేబుల్ టీకయ్య, భూమన్న, రాజశేఖర్, రవి, హోమ్ గార్డ్ కదిర్‌ను ఆయన సన్మానించారు.

### ఫిర్యాదుదారులతో..
## మర్యాదగా వ్యవహరించాలి
### ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం

**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో పోలీసులు మర్యాద గా వ్యవహరించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పోలీ సులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ గౌష్ ఆలం సోమవారం తాంసి పోలీస్ స్టేషన్ ను పరిశీలించా రు. మొదటగా ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సర్కిల్ సిఐ కేఫణిధర్ జిల్లా ఎస్పీకి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. తదుపరి పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్, లాక ప్, రికార్డులు భద్రపరిచే గది, సాక్షదారాలను భద్రపరిచే గది, సిబ్బంది వేచి ఉండే ప్రదేశం, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీ లించి ఎస్ఐ శివరాం నాయక్‌కు పలు సూచనలు చేశారు. సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా, సరిహద్దులో అసాంఘిక కా ర్యకలాపాలు చోటు చేసుకోకుండా గస్తీ నిర్వహించాలన్నారు.



## ఉర్దూ విలేకరులకు సన్మానం

**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఉర్దూ భాషాభివృద్ధికి భారత రత్న ,భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖా మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎంతో కృషి చేసారని కాంగ్రెస్ సీనియర్ నాయ కులు గిమ్మ సంతోష్ అన్నారు. కంది శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం,ప్రజా సేవ భవన్‌లో నిర్వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఉర్దూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఉర్దూ భాషకు అబుల్ కలామ్ ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో రావు, జహీర్ రంజాని, సతీష్, నర్సింగ్, జాఫర్ అహ్మద్, నాయకులు ఎం.ఏ షకీల్, కిజర్ పాషా,.ఎం.ఏ కయ్యుమ్, మొహమ్మద్ రఫీక్, షేక్ ఖలీం,.ఇర్ఫాన్ ఖాన్, తకిముద్దీన్, సయ్యద్ షాహిద్ అలీ,అతిక్ ఉర్ రహమాన్, సయ్యద్ షౌకత్ అలీ,.అజీజ్ ఖాన్, కర్మ,అఖీమ్, అంజద్ ఖాన్, అయాస్ ఖాన్,భరత్ శ్రవణ్ నాయక్, బండారి చిన్నయ్య,అస్భాత్ ఖాన్,అజీజ్ పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి - బోయపల్లి గ్రామ శివారులోని వెలుమల వాణికుంటలో చేప పిల్లల విడుదల**



**తాండూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి అన్నారు. మండలంలోని బోయపల్లి గ్రామ శివారులోని వెలు మల వాణికుంటలో సోమవారం చేప పిల్లలను ఎమ్మెల్యే వది లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వం ద శాతం రాయితీతో చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తుం న్నదన్నారు. చేప పిల్లల పెంపకం వలన మత్స్య సంపద పెరు గుతుందని, ఉపాధి దొరకడమే కాకుండా ఆర్థిక అభివృద్ధి సాధిస్తారన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ సాంబశి వరావు, ఏఐఎం రాందాని, మత్స్య పారిశ్రామిక సహకార సం ఘం జిల్లా అధ్యక్షులు కంపెల చిన్నయ్య, ఏసీపీ రవికుమార్, నాయకులు బానయ్య, మహేందర్ రావు, రవీందర్ రెడ్డి, సిరంగి శంకర్, ఎండీ ఈసా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మోహన్ నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**జైనూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని జెండాగూడా గ్రామానికి చెందిన గిరిజన జానపద గాయకుడు పవార్ మోహన్ నాయక్ తండ్రి పవార్ భీంరావ్ నాయక్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం వారి ఇంటికీ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భీంరావ్ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- లెక్టరేట్ ఎదుట అఖిలపక్షం రైతు సంఘం ధర్నా
- తేమ మినహాయింపుతో కొనుగోలు చేయాలి
- సంఘం కన్వీనర్ బండి దత్తాత్రి



**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
పత్తి రైతులకు కనీస మద్దతు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని అఖిల పక్షం రైతు సంఘం కన్వీనర్ బండి దత్తాత్రి అన్నారు. తేమ మినహాయింపుతో పత్తిని కొనుగోళు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట టెంట్ వేసుకొని ధర్నా నిర్వ హించారు. ఆయా పార్టీల రైతు సంఘాల నాయకులు పాల్గొని పత్తికి మద్దతు ధరతో పాటు తేమ శాతం సడలించాలని కోరారు. ఈ సందర్భంగా అఖిలపక్షం రైతు సంఘం కన్వీనర్ బండి దత్తాత్రి మాట్లాడుతూ.. జిల్లాలో గత నెల 25న పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, కానీ తేమ శాతం కారణంగా రైతులు మద్దతు ధర పొందలేకపోతున్నారని అన్నారు.

తేమను సడలించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను వెంటనే ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్వామినాథన్ కమిషన్ ను బెఖాతారు చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఖరి కారణంగా పత్తి రైతులు వాటిని అమ్ముకునేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గుజరాత్‌లో ఓ విధంగా తెలంగాణలో ఓ విధంగా కొను గోల్లు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం రైతులను గుజరాత్‌కు తీసుకెళ్లి అక్కడి ధరల గురించి తెలియజేయా లన్నారు. రైతుల పక్షాన సంఘం తరుపున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. మద్దతు ధర ఇప్పించడంలో అధికార పార్టీ, ఎమ్మెల్యే లు అధికారులు పూర్తిగా విఫలం అయ్యా రని రైతులను పూర్తిగా దగా చేస్తూ మద్దతు ధర లేకుండా పత్తి కనుగొళ్ళు చేపడుతున్నారని దుయ్యాబట్టారు. తక్షణమే ఎలాంటి తేమ షరతులు లేకుండా మద్దత్తు ధరతో పత్తిని కొనాలని దానికోసం కేంద్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం ఎమ్మెల్యే, ఎంపీ లు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చిన ప్రకారం ఎకరానికి 15 వేల చొప్పున రెండు విడతల రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు లోకారి పోశెట్టి, నారాయణ, పరమేశ్వర్, గంద్రత్ రమేష్, జగదీష్, చిల్క దేవిదాస్, లక్ష్మణ్, ప్రహ్లాద్, శంకర్, గోవర్ధన్, రమేష్, జగన్ సింగ్, నంది రామయ్య పాల్గొన్నారు.

### కాకతీయ యూనివర్సిటీని సందర్శించిన
## ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు

**బెల్లంపల్లి, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు ఛైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్ లు సోమవారం కాకతీయ యూనివర్సిటీని సందర్శించారు . అడిటోరియంలో విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని వాటి సత్వర పరిష్కారానికై వైస్ ఛాన్స్ లర్ ప్రతాప్ రెడ్డి కి ఆదేశాలు జారి చేసి ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్తామని విద్యార్థులకు తెలియజేసిన ఎస్సి ఎస్టి కమిషన్.ఈ సమావేశంలో రిజిస్టర్ మల్లారెడ్డి, ఎస్సీ, ఎస్టీ డైరెక్టర్ రాంచంధర్ ,యూనివర్సిటీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది,పాల్గొన్నారు. ఛైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రేణికుంట్ల ప్రవీన్ అడిటోరి యంలో విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని వాటి సత్వర పరిష్కారానికై వైస్ ఛాన్స్‌లర్ ప్రతాప్ రెడ్డిని ఆదేశించారు. విషయాన్ని ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు.




## సమస్యల పరిష్కారానికి చర్యలు..



**ఉట్నూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**
గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను ఆమె స్వీకరించారు. జైనూర్ మండలం పానపటర్ గ్రామానికి చెందిన సునీత తనకి కారుణ్య నియ మకం కింద ఉద్యోగం కల్పించమని,నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన భీంరావ్ తనకి సి ఆర్ టి ఉద్యోగం కల్పించామని ,ఇంద్రవెల్లి మం డలం వాడగం గ్రామానికి చెందిన రాంశావ్ తనకు ఏడ్ల జత మంజూరు చేయించామని కోరారు.పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబందించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఏపీఓ జనరల్ వసంతరావు, ఏవో స్వామి పాల్గొన్నారు.

# చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

■ ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ■ అట్టహాసంగా ప్రారంభమైన జోనల్ క్రీడలు







**ముధోల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు ప్రస్తుతం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా క్రీడల్లో సైతం రాణించాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బాలుర విభాగంలో పదవ జోనల్ స్థాయి క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రముఖ పాఠశాలగా పేరు ప్రఖ్యాతులు పొందిన ముధోల్ గురుకుల పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గతంలో ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు జాతీయ స్థాయిలోని ప్రముఖ విద్యాసంస్థల్లో సీటును సాధించి ఉన్నత స్థాయికి ఎదగడం తమ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు. క్రీడలు శారీరక- మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి జోనల్ స్థాయి క్రీడలు దోహదపడడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో భారత దేశం పేరు ప్రఖ్యాతులు క్రీడా ప్రపంచంలో మారుమోగడానికి కారణం విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రదర్శిస్తున్న క్రీడా నైపుణ్యమే అని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను మరింత మెరుగుపరచడానికి తన వంతుగా పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సైతం క్రీడలతో పాటు విద్యను అభ్యసించి పోషకుల కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నాలుగు రోజుల పాటు జరిగే క్రీడా సంగ్రామంలో విద్యార్థులు తమలోని అత్యుత్తమ ప్రదర్శన వెలికి తీసే వేదికగా భావించి ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఐదు జిల్లాల లోని 12 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు- సిబ్బంది పాల్గొంటున్నారన్నారు. ఎమ్మెల్యే తో పాటు ఎమ్మెల్సీ జాతీయ జెండాను-ఒలంపిక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొదటి రోజు నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అనే రీతిలో చివరి వరకు పోరాడిన తీరు కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ టి ఫ్లోరెన్స్ రాణి, జోనల్ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, ప్రిన్సిపల్ సి. నర్సింహారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరంజన్, మండల విద్యాధికారి రమణారెడ్డి, మాజీ జడ్పిటిసి లక్ష్మి నర్సాగౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సాయిరాం, బిజెపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్, నాయకులు తాటివార్ రమేష్, మోహన్ యాదవ్, సప్పటోల్ల పోతన్న, ధర్మపురి శ్రీనివాస్, వివిధ పాఠశాలల్లో చెందిన ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన చల్ల సత్తయ్య తనకు ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూమిని తనకు తెలియకుండా అక్రమంగా పట్టా మార్చుకుని రుణమాఫీ పొందిన విషయంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన దుగుట వెంకటస్వామి తనకు గ్రామ శివారులో భూమి ఉందని, కొంతమంది అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి రైతుబంధు డబ్బులు పొందారని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలానికి చెందిన వసుంధర మండల సమాఖ్య సభ్యులు జన్నారం ఆర్.టి.సి. బస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ భూమిలో అమ్మ క్యాంటీన్ నిర్వహించుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘం ప్రతినిధులు వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు, వార్డెన్లకు బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు పంపిణీ..



**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్, ఉమీద్ ఫౌండేషన్ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతిని, జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని చిలుకూరి లక్ష్మీ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే పలువురికి నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. భారతరత్న, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశం మొదటి విద్యా మంత్రి అబ్దుల్ కలాం అని కొనియాడారు. కార్యక్రమంలో ఉమీద్ ఫౌండేషన్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, టీఎండబ్ల్యుఓ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, అమన్ ఫౌండేషన్ అధ్యక్షుడు అర్ఫత్ ఖాన్, అబ్దుల్ ఖాసిం పాల్గొన్నారు.

# పెళ్లికి ఆర్థిక సాయం అందజేత



**జన్నారం, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

అమ్మ నాన్న లేని నిరుపేద అమ్మాయి వివాహానికి పోర్నకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిధిలోని పొనకల్ గ్రామానికి చెందిన మేకల రమేష్ లక్ష్మిల కూతరుకు శ్రీవాణి వివాహం నిచ్చయమైంది. ఈ నెల 17న శ్రీవాణి వివాహం జరగనుంది. అమ్మాయి ఆర్థికపరిస్థితిని తెలుసుకొని జక్కు భూమేష్, ఎల్లయ్య రెడ్డి, సాయి పెళ్లి కూతురికి కావలసిన మట్టెలు పుస్తెలతో పాటు నగదు అందజేశారు..

## జీవానాధారమే.. ప్రాణం తీసింది..!

**ఉట్నూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

కుటుంబ జీవనాధారమే మృత్యు ఒడిలోకి జారుకునేలా జరిగిన ఘటన ఉట్నూర్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎన్టీఆర్ నగర్‌లో నివాసం ఉండే మెడి నర్సింహులు (52) జీవనాధారం కోసం చేపలు పట్టి అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం వారసంతలో చేపలు అమ్మేందుకు మృతుడు శనివారం చేపలను పట్టేందుకు వలతో మండలంలోని తేజపూర్ గ్రామ సమీపంలో చిన్న పాటి చెక్ డ్యాంలోకి వెళ్ళి వల వేసి తిరిగి ఇంటికి వచ్చాడు. ఆదివారం మధ్యాహ్నం చెక్ డ్యాం కి వెళ్లి వలలో చెక్కిన చేపలను తీసేందుకు డ్యాంలో దిగాడు. వల మృతుడి కాళ్ళకు చుట్టడంతో బయటకి రాలేక అక్కడ మృతి చెందారు. మృతుడు ఆదివారం రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో ఆయన కోసం గాలించగా చెక్ డ్యాం ఒడ్డున చెప్పులు కనిపించడంతో డ్యాంలో వెతకగా మృతి చెంది ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. కుటుంబ జీవనాధారం చేపలను పట్టి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న సందర్భంలో కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబసభ్యులు తీవ్ర శోకంలో మునిగారు. కుటుంబ జీవనాధారమే ఆయన మృత్యుపాలిట శాపం అయిందని, ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని అదువు కోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# మేం చెప్పం..

## మీకెందుకు ఆ వివరాలు

- మా అప్పులు తీరుస్తారా..
- వివరాలు ఇచ్చేందుకు జంకుతున్న జనం
- సర్వే అధికారులకు రివర్స్ ప్రశ్నలు..
- తలలు పట్టుకుంటున్న ఎన్యుమరేటర్లు
- మధ్యాహ్నం సర్వేతో ఆగం..
- కూలి పనులకు వెళ్తున్న ప్రజలు
- మందకొడిగా సాగుతున్న సర్వే

**(ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి)**

కుల గణన సర్వేలో ఆస్తులు వివరాలు ఎందుకు సేకరిస్తున్నారనే అనుమానాలు ప్రజలను వెంటాడుతున్నాయి. ఈ నెల 6 నుంచి 8 వరకు ఇంటి నెంబర్ యజమాని పేరు నమోదు చేసి డోర్లకు స్టిక్కర్లు అందించే ప్రక్రియ సాగింది. 9వ తేదీ నుంచి మండలంలో కుల గణన సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. ఈ సర్వేలో ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు సేకరిస్తున్నారు. 56 రకాల ప్రశ్నలతో వివరాలను నమోదు చేస్తున్నారు. వీటిలో ఆదాయం ఆస్తులు, భూములు ఇంకా పలు రకరకాల ప్రశ్నలు వేసి సమాచారం రాబడుతున్నారు. ఇలాంటి వివరాలు ప్రభుత్వానికి తెలియజేస్తే, ఇప్పటి వరకు తమ వద్ద ఉన్న తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు తొలగిస్తారేమో అని పలువురు అనుమానాలు పడుతున్నారు. ఇంకా భూములు ఉన్న రైతులు తమకు రైతు భరోసా అందకుండా పోతుందేమో అని ఆందోళన చెందుతున్నారు. మరి కొంతమంది తమకు వృద్ధాప్య పింఛన్ తీసేస్తారేమో దిగులు చెందుతున్నారు. ఇలాంటి వ్యక్తిగత వివరాలు ఎందుకు ఇవ్వాలని గ్రామాల్లో చర్చ జరుగుతుంది. కుల గణనకు విరుద్ధంగా ప్రశ్నావళి ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా కుల గణన చేస్తామని చెప్పే వ్యక్తి గత సమాచారాన్ని సేకరించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మండలంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 32,815. 20 గ్రామ పంచాయతీల పరిధిలో 10,828 ఆవాసాలు ఉన్నాయి. సర్వే కోసం గ్రామంలో 86 బ్లాకులుగా చేశారు. 74 ఎనుమరేటర్లు 8 మందిని సూపర్వైజర్లు ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉండగా సర్వే పై ఉన్న అపోహలను తొలగించేందుకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. అయినా ఈ వివరాలన్నీ ఇస్తే తమకు ప్రభుత్వం నుంచి లభిస్తున్న పథకాలు పోతాయమని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**సర్వే పై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మొద్దు..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి రాజకీయ, సమగ్ర కులగణన సర్వే పై సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మొద్దని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని తన స్వగ్రామమైన కల్లూరు గూడా గ్రామంలో నిర్వహించిన సర్వేలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే పట్ల సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలెవరూ నమ్మొద్దని, విద్యావంతులు సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో న్యాయం చేయడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి పక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా నిలబెట్టేందుకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కుల గణన చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.

ప్రభాత సమాచారం
MOVIE TIME
మంగళవారం | 12 నవంబర్ | 2024

# పుష్ప.. రచ్చ

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'పుష్ప-2'. ఈ మూవీ కోసం ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 5న గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతుండగా.. ఈ చిత్ర ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఈ చిత్ర ట్రైలర్ డేట్ అండ్ టైమ్‌ను 'పుష్ప-2' మేకర్స్ తాజాగా వెల్లడించారు. ఇండియన్ బిగ్గెస్ట్ మూవీగా తెరకెక్కిన 'పుష్ప-2' ట్రైలర్‌ను నవంబర్ 17న సాయంత్రం 6:03కు రిలీజ్ చేస్తున్నట్లు ఓ సాలిడ్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. ఈ పోస్టర్‌లో అల్లు అర్జున్ తనదైన స్వాగ్‌తో భుజంపై తుపాకీ పెట్టుకుని నడుచుకుంటూ వస్తున్నాడు. ఇక ఈ అనౌన్స్‌మెంట్‌తో సోషల్ మీడియాలో 'పుష్ప-2' రచ్చ చేస్తున్నాడు. ఈ ట్రైలర్‌ను సుకుమార్ అండ్ టీమ్ ఎలా కట్ చేశారా.. అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.



# మహేశ్ తో బ్రిటీష్ భామ

దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో సినిమా వస్తున్న విషయం తెలిసిందే. SSMB29 అంటూ రానున్న మూవీని హాలీవుడ్ సినిమాను తలపించేలా తీయబోతున్నట్లు రాజమౌళి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో ఇప్పటికే సినిమా షూటింగ్ లొకేషన్స్ కోసం రాజమౌళి కెన్యా అంతా తిరిగి వచ్చాడు. అయితే తాజాగా మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఫిమేల్ లీడ్ రోల్‌లో హాలీవుడ్ హీరోయిన్ భారత సంతతికి చెందిన నవోమి స్కాట్ ను తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై నవోమితో రాజమౌళి చర్చలు కూడా జరిపాడని వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై జక్కన్న నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు రాజమౌళి కొడుకు కార్తికేయ కూడా ఇప్పటికే నవోమి స్కాట్‌ను ఇన్‌స్టాలో ఫాలో అవుతుండడంతో ఈ రూమర్స్ నిజం అయ్యేలా కనిపిస్తున్నాయి. నవోమి స్కాట్ ఇంగ్లాడులో పుట్టిన భారత సంతతికి చెందిన మహిళ. నవోమి అమ్మ ఉషా స్కాట్ గుజరాతీ నుంచి ఇంగ్లాండుకు వలస వెళ్లింది. నవోమి అల్లాద్దిన్, విజర్డ్స్, ఛార్లీస్ ఎంజెల్స్, స్మైల్ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది.






# రేపు బ్లాస్టింగ్ అప్ డేట్

నారా రోహిత్, బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ భైరవం. ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే బెల్లంకొండ శ్రీనివాస్ , నారా రోహిత్ పోస్టర్ షేర్ చేశారు. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో నారా రోహిత్ వరదగా కనిపించబోతున్నాడు. తాజాగా మంచు మనోజ్ ప్రీ లుక్ లాంచ్ చేశారు. రాకింగ్ స్టార్ మంచు మనోజు కడెం, రింగ్ వేసుకున్న చేతిలో చుట్ట పట్టుకోవడం చూడొచ్చు. ఈ లుక్ నెట్టింట క్యూరియాసిటీ పెంచేస్తుంది. మంగళవారం ఉదయం 11:07 గంటలకు మనోజు లుక్ విడుదల చేయనున్నట్టు తెలియజేశారు. ఇంటెన్సివ్‌గా సాగే పాత్రలు, కోసం సిద్ధంగా ఉండండి.. బ్లాస్టింగ్ అప్‌డేట్స్‌తో త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ మేకర్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.



# రామ్ గోపాల్ వర్మపై కేసు

టాలీవుడ్ వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు అయ్యింది. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పోలీస్ స్టేషన్‌లో ఐటీ చట్టం కింద వర్మపై కేసు నమోదు చేశారు పోలీసులు. వ్యూహం సినిమా సమయంలో టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, నారా బ్రాహ్మణిలను కించపరిచేలా రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టినందుకు మద్దిపాడు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం ఈ కేసును పెట్టాడు. రామలింగం ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు.

# మౌలానా అబుల్‌కాలం సేవలు మరువలేనవి

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన విద్య దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి నివాళులర్పించారు. పలు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జరుపుకునే విద్య దినోత్సవం వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత కళశాలలో సీట్లు సాధించారని అన్నారు. అందరూ కలిసిమెలిసి ఉండాలని పాఠశాలలో విద్యకు అందరూ సమానమే అని అన్నారు. ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలన్న మౌలానా అబుల్ కలాం గారి కళలను మైనార్టీ కళాశాలలు, 33 జిల్లాల్లో 33 వైద్య కళాశాలలను మంజూరు చేసి సాకారం చేసింది కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## తల్లి పేరు మీద సేవ చేయడం అభినందనీయం

**బోథ్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

దివంగత తల్లి, అన్నయ్య పేరు మీద సమాజ సేవ చేయడం చాలా గొప్ప విషయమని దానికి ఉన్నతమైన వ్యక్తిత్వం ఉండాలని ఎంపీడీవో రమేష్ అన్నారు. మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చైర్మన్ అనిల్ కుమార్ తను అన్న మాసం కిరణ్ మొదటి వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనది. దానికి సంబంధించిన పేషెంట్లకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీవో చేతుల మీదుగా చేపట్టారు. ఈ రోజు 60 మందికి అద్దాల పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 100 మంది పేషంట్లకు కంటి అద్దాల పంపిణీ చేపట్టామని అనిల్ తెలిపారు. 10 మందికి అపరేషన్ పూర్తి చేయించామని త్వరలో మరో 40 మందికి కంటి ఆపరేషన్లు చేయిస్తామన్నారు. ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ కన్న తల్లి, అన్న పేరు మీద సేవ చేయడం చాలా అభినందనీయం అన్నారు. మాసం అనిల్ చిన్న వయస్సులో మంచి పేరు తెచ్చుకోవడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ మా అమ్మ మాసం లక్ష్మీ పేరు మీద 15 సం॥ క్రితం నుండి స్వచ్ఛ సంస్థ నడుపుతూ సేవ చేయడం చాలా అనుభూతినిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ జీవన్ రెడ్డి, ఈఓ అంజయ్యా, దుర్గ కమిటీ అధ్యక్షుడు పాలిక్ రమేష్ సొసైటీ సభ్యులు జాదవ్ కృష్ణ,మాసం అన్వేష్, శ్రీదర్, ప్రవీణ్, ప్రసాద్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా దినోత్సవం




**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం పాల్గొని అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అబుల్ కలాం ఆజాద్ గురించి ఆయన చేసిన కృషి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణపతి రఘు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి యాకూబ్ అలీ, ఎన్సీసి కేర్ టేకర్ చంద్రకాంత్, సిబ్బంది ముబారక్, 32 తెలంగాణ బెటాలిన్ స్టాఫ్ రవి కుమార్, ఎన్సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ట్రాలీ ఆటో బోల్తా

**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాల ఘాట్ రోడ్ సమీపంలో సోమవారం ఓ ట్రాలీ ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. నిత్యవసర సరుకులతో కూడిన ట్రాలీ ఏజెన్సీ గ్రామాలకు వెళ్తుండగా ఖండాల ఘాట్ పొత్తగూడ రహదారి మధ్యలో అదుపుతప్పి పడిపోయింది. తుడుందెబ్బ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ ఎం. బాలు, జలపాత్ లు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. కింద పడిన వస్తువులను ఆటోలో భద్రపరిచారు.

# వాస్తవ పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

### ఎనుమాముల మార్కెట్‌ను సందర్శించిన బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి



**బోథ్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో పత్తి సాగు చేస్తున్న రైతులెవరూ నష్టపోకుండా ఉండేలా ఆదిలాబాద్ జిల్లా వాస్తవ శీతోష్ణస్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని సిసిఐ, జిన్నింగ్ మిల్లుల మధ్య పొరపాటు రాకుండా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి తెలిపారు. ఆసియాలోనే రెండవ అతిపెద్ద పత్తి మార్కెట్ వరంగల్ ఎనుమాముల మార్కెట్లో పత్తి కొనుగోలను పరిశీలించి రైతులు, వ్యాపారస్తులు, అధికారులు రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ పత్తి విభాగం ప్రత్యేక అధికారి రామోజీ రాము బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ బొడ్డు గంగారెడ్డిని పుష్పగుచ్చం అందించి సాదరంగా ఆహ్వానించి మార్కెట్ పరిస్థితిలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలకు మోక్షం ఎప్పుడో..!



**జన్నారం, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, అదే విధంగా ఒక్క విద్యార్థి నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికై తొందరలోనే సంవత్సరం పూర్తి కావొస్తుందని, కానీ మండల ప్రజల ఎన్నో ఏండ్ల కళ అయిన ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి మాత్రం ఇంకా అతీ గతి లేదని "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల్లో విద్యార్థి నాయకునిగా కష్టాలు తెలిసిన వాడిగా చెపుకొని గెలుపొందినా..ఇన్ని రోజులు గడుస్తున్నా కూడా కనీసం మండలంలోని బడుగు, బలహీన వర్గాలకు అవసరమైన ప్రభుత్వ విద్యాసంస్థలను మండలంలో ఏర్పాటు చేయడంలో మాత్రం విఫలమయ్యారని అన్నారు. దీనికి 1 సంవత్సర కాలంలో మండలంలో విద్యారంగ అభివృద్ధి గురించి నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయను న్నట్లు ఆయన తెలియజేశారు. అదే విధంగా డిగ్రీ కళా శాల, ఇతర విద్యాసంస్థలను మండలంలో ఏర్పాటు చేసే విధంగా కార్యాచరణ కూడా తొందరలో ప్రకటిస్తామని వారు తెలిపారు.

# టీయూటీఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గం

- అధ్యక్షులుగా తుమ్మ లచ్చిరాం
- ప్రధాన కార్యదర్శిగా పి. రఘునందన్ రెడ్డి





**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

చారిత్రక అవసరంగా ఏర్పడిన టీయూటీఎఫ్ నేడు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో వెనుకడుగు వేయకుండా ప్రభుత్వాలు ఏవైనా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో ముందు ఉంటుందని టీయూటీఎఫ్ రాష్ట్ర నూతన అధ్యక్షుడు తుమ్మ లచ్చిరాం అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన తెలంగాణఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆరవ రాష్ట్ర విద్యా మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభలో 33 జిల్లాల నుండి ఉపాధ్యాయులు, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు తీర్మానాలను చేశారు. ఉపాధ్యాయ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకున్నారు. మహాసభల అనంతరం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. టీయుటీఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా ఏ.మురళీమోహన్ రెడ్డి, అధ్యక్షులుగా తుమ్మ లచ్చిరాం, కార్యనిర్వాహక అధ్యక్షులుగా దామెర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పి.రఘునందన్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా గోపాల్ ఎన్నికయ్యారు. వీరికి ఉపాధ్యాయులందరు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ మహాసభలో ప్రవేశ పెట్టిన 12 ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.

# కాంగ్రెస్‌లో చేరికలు



**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రజాసేవాభవన్ లో జరిగిన చేరికల కార్యక్రమంలో కంది పాల్గొన్నారు. సుధాగోని సుధాకర్ గౌడ్, ఆత్రం గంగారం పటేల్, సిడాం రాము పటేల్, టేకం సంతోష్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ రూరల్ మండలం అంకాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దొండరిగూడ, రాము గూడ, గుండంలొద్ది, పాకిడిగూడ గ్రామాల నుండి అలాగే డాక్టర్ మారుతి ఆధ్వర్యంలో చాందా(టి)గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కంది కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఇందిరమ్మ ఇండ్లు ముందుగా గరీబోళ్లకే కేటాయిస్తుందని, రెక్కడితే గాని డొక్కాడని వారికి ముందుగా కేటాయిస్తామని తెలిపారు. 70 ఏళ్లుగా జరగని కుటుంబ సర్వే జరుగుతుందని, ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర సర్వేలో ఉత్సాహంగా పాల్గొని వివరాలు తెలపాలని సూచించారు. భూమిలేని వారికి రేషన్ కార్డు లేని వారికి ఇండ్లు లేని వారికి న్యాయం జరుగుతుందన్నారు. పేదలందరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పేదోళ్లకు ఒక్క రూపాయి ఖర్చు లేకుంగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. గ్రామగ్రామాన పార్టీ బలోపేతమై రానున్న అన్ని ఎన్నికల్లోనూ విజయ ఢంకా మోగించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ రావు, ఎం.ఏ షకీల్, ఐఎన్టియూసి జిల్లా అధ్యక్షులు మునిగేల నర్సింగ్, రూరల్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్చెట్టి నాగన్న, కౌన్సిలర్లు బండారి సతీష్, యెల్మెల్వార్ రామ్ కుమార్, నాయకులు ఎం.ఏ కయ్యూమ్, బూర్ల శంకరయ్య, తిప్పిరెడ్డి విట్టల్ రెడ్డి, దినేష్ గౌడ్, నాయకులున్నారు.



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో లింగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ లింగాపూర్ పాఠశాలలో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్,గంజాయి నివారణ, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా లింగాపూర్ ఎస్. ఐ ప్రవీణ్ గారు మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపో యినట్టైతే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహనదారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ప్రవీణ్ గారు మరియు పోలీసు సిబ్బంది, జిల్లా పోలీస్ కళాబృందం సభ్యులు రాంచందర్, రోహిత్, వెంకటేశ్, చంద్రశేఖర్,రజిత, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట వీవోఏల ధర్నా

**మంచిర్యాల, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఐకేపీ, వీవోఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం 48 గంటల ధర్నా చేపట్టారు. డిమాండ్లను పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ బకాయి ఉన్న స్త్రీ నిధి ఇన్సెంటివ్ వెంటనే గ్రామ సంఘాలకు చెల్లించాలన్నారు. గ్రామ సంఘం నుంచి రూ. మూడు వేల గౌరవ వేతనం ఇవ్వాలన్నారు. ప్రతీ నెల వేతనం సక్రమంగా రావడం లేదన్నారు. గ్రామ సంఘానికి ట్యాబ్ సౌకర్యం కల్పించాలన్నారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వ హామీ ప్రకారం రూ.20 వేల వేతనం, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని రెండు రోజుల పాటు ఆందోళన చేపట్టమన్నారు. ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు దుంపల రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు కుంటాల కుమార్, దుర్గం రాములు, కోశాధికారి పోచం, నాయకులు లింగయ్య, సుజజాత, సరిత, లలిత, కిరణ్, కవిత, రాజ్యలక్ష్మి, పద్మ, సమ్మయ్య పాల్గొన్నారు.

# విస్తృత ఉద్యమాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం




## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

**కాగజ్‌నగర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

విస్తృత ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు రెండో రోజు ఆదివారం ఉత్సాహభరితమైన వాతావరణంలో కొనసాగాయి. ముందుగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు గులాం దస్తగిరి ఆవిష్కరించారు. అనంతరం పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకులు అధ్యయనం చేస్తూ ఉండాలని సూచించారు. ప్రస్తుతం దేశంలో భారత రాజ్యాంగం, మనుధర్మ శాస్త్రం మధ్య పెద్ద చర్చ జరుగుతోందని, ఈ రెండింటి మధ్య ప్రజలు ఎటువైపు ఉండాలో తేల్చుకోలేని పరిస్థితికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. మతం, కులం, ప్రాంతం, జాతి లాంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాబోయే మూడేండ్లలో చేపట్టబోయే ఉద్యమ కార్యాచరణను ఈ మహాసభలో రూపొందించుకోవాలని సూచిం చారు. జిల్లా పరిస్థితులకు అనుగుణంగా కర్తవ్యాలు రూపొందించుకోవాలన్నారు. ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, రాష్ట్ర నాయకులు కోట సతీష్‌కుమార్, ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు సూర్యదేవర సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం శ్రీనివాస్, ముంజం ఆనంద్‌కుమార్, దుర్గం అనిత, చాపెలె సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన జిల్లా క్రీడాకారులు..

**ఆసిఫాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మూడురోజులుగా జరుగుతున్న అండర్-14 రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ఉమ్మడిఆదిలాబాద్ జిల్లా జట్టు సత్తాచాటింది. ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో వరంగల్‌జట్టుపై గెలిచి టోర్నమెంట్ చాంపియన్‌గా నిలిచి క్రీడాపతాకాన్ని ఎగురవేసింది. ఈ సందర్భంగా క్రీడాజట్టుతోపాటు కోచ్‌లు అరవింద్, సాయి, స్ఫూర్తివివేక్‌ను జిల్లాహ్యాండ్‌బాల్ అసోసియే షన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె శ్యాంసుందర్‌రావు, రమేష్, కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, గిరిజన శాఖ డీడీ రమాదేవి, స్పోర్ట్స్ అధికారి మీనారెడ్డి, తదితరులు అభినందించారు.

## కులగణన ఎన్యుమరేటర్లకు పని భారంతగ్గించాలి




**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి**

**కాగజ్‌నగర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న కుల గణన సందర్భంగా ఎన్యుమరేటర్లుగా నియమించబడ్డ ఉద్యోగ, ఉపాధ్యాయ మిత్రులకు పని భారం తగ్గించాలని, ఇంకా కొంత ఎక్కువ మందిని ఎన్యుమరేటర్ లు గా తీసుకొని ప్రతి అన్యుమరేటర్ కి 100 లోపు కుటుంబాలు వచ్చేటట్టుగా చర్య తీసుకోవాల్సిందిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి అన్నారు. ప్రస్తుతం ఒక ఎనిమిరేటర్కు 150, 175, 180,200 కుటుంబాలు కేటాయించడం తలకు మించిన భారంగా మారుతుందని. ఈ విషయమై జిల్లా కలెక్టర్ పునర్ ఆలోచన చేసి ఎన్యుమరేటర్ల సంఖ్యను పెంచాలని టిఎస్ యుటిఎఫ్ తరపున కోరుతున్నామన్నారు. అధికారుల ఒత్తిడిని తగ్గించాలని మెటీరియల్ ను ఏ రోజుకు ఆ రోజు మండల కేంద్రాలకు వెళ్లి తీసుకోవడం ఇబ్బందికరంగా ఉందని కాబట్టి గ్రామ పంచాయతీలో మెటీరియల్ అందుబాటులో ఉండేటట్లుగా చూడాలన్నారు. అదే సందర్భంలో ఎనిమరేటర్లకి ఇచ్చే రెమ్యూనరేషన్ సర్వే చేసిన కుటుంబాల ఆధారంగా ప్రకటించి సర్వే పూర్తయిన వెంటనే ఇవ్వాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ మండల అధ్యక్షులు మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు బాజీఖాన్, శిరీష,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటకు రూ.12 వేలు గిట్టుబాటు ధర కల్పించాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

పత్తి పంటకు 12 వేలు గిట్టుబాటు ధర కల్పించాలని, తేమ పరీక్ష లేకుండా సీసీఐ, ప్రైవేట్ జిన్నింగ్ మిల్లుల ద్వారా కొనుగోలు చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అత్యధిక శాతం ప్రజలు కేవలం వర్షాధార వ్యవసాయాన్ని నమ్ముకొని రైతులు జీవనం కొనసాగిస్తున్నారని అందులో ముఖ్యంగా గత సంవత్సరంలో ప్రత్తి క్వింటాలుకు పదివేలపై చిలుకు ధర ఉండటము మూలంగా ఈ ఏడాది సైతం రైతులు అధిక శాతం పత్తి పంట పండించడం జరిగిందన్నారు. ఈ పంట కాలంలో జిల్లాలో అత్యదిక వర్షాలు కురవడం. చీడపీడల బెడద ఎక్కువ అవడం వలన పత్తి పంట దిగుబడి పూర్తి



కనిష్ట స్థాయికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పురుగు మందు దరలు ఇతరాత్ర ఖర్చులు అధికమై రైతులకు మిగులు బాటు లేక మూలిగే నక్క పై తాటిపండు పడ్డ విధంగ రైతుల పరిస్థితి తయారైందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ రైతుల పక్షాన ప్రభుత్వానికి తేమ పరీక్ష లేకుండా పత్తి కొనుగోలు చేసేలా సిఫారసు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పురుషోత్తం, బాలేష్, బొట్టుపల్లి ప్రశాంత్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

**కాగజ్‌నగర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలంలోని బలగలలోని బాయ్స్ టు మైనార్టీ రెసిడెన్షియల్, కళాశాలలో,జూనియర్ కళాశాలలో సోమవారం స్వాతంత్ర సమర యోదుడు, భారతర్న అవార్డు గ్రహిత, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా మరియు జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడి గమనియల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య ఉద్యమంలో తనదైన పాత్ర పోషించారని, స్వాతంత్ర్య అనంతరం దేశ విద్యాశాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించారిన, స్వయంగా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, బెంగాళి, పర్షియన్ భాషలలో ప్రావీణ్యుడై దేశంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధికి పాటుపడ్డారని తెలిపారు. ఆజాద్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించిందని, ఆజాద్ ఆశయాలను సాధించే దిశగా ప్రతీ ఒక్కరు కృషిచేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.బాయ్స్ టు మైనార్టీ రెసిడెన్షియల్, కళాశాలలో,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శగుప్త తో పాటు మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావి శ్రీనివాస్ మౌలానా అబుల్కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



## దగ్గరుండి సర్వే సిబ్బందికి వివరాలు అందించి
# సంతకం చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

- సమగ్ర కుటుంబ కులగణన సర్వేకు అధికారులుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి
- సామాజిక మధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మొద్దు

**ఉట్నూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండలంలోని కల్లూర్ గ్రామం.. ముప్పై గడపలు ఉన్న గోండు గూడెం.. ఖానాపూర్ నియోజక వర్గానికి ఎమ్మెల్యేను అందించిన గ్రామం అది.. ఇందిరమ్మ ఇంట్లో మనుగడ సాగించే వెడ్మ భీం రావు-వెడ్మ గిరిజాబాయి పెద్ద కుమారుడు వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో కల్లూర్ గూడ గ్రామం తెరపైకి వచ్చింది.. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆ గ్రామం వైపు అభివృద్ధి కిరణాలు పయనిస్తున్నాయి.. రోడ్డు సౌకర్యంలేని గ్రామానికి వెడ్మ భోజ్జు పటేల్ ఎమ్మెల్యే గా పదవి బాధ్యతలు చేపట్టగానే గ్రామానికి రోడ్డు మంజూరు చేయించి గ్రామస్తుల చిరకాల వాంచను తీర్చారు.. గ్రామాభివృద్ధికి సూక్ష్మ ప్రణాళికలు రూపొందించేందుకు కసరత్తు చేస్తున్నారు. తమ ఊరి యువకుడు ఎమ్మెల్యే స్థాయికి ఎదగడం చూసి కల్లూర్ గూడెం మురిసిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్యా,ఉపాధి రాజకీయ,సమగ్ర కుల గణన సర్వే బృందం సోమవారం కల్లూర్ గూడ గ్రామంలోకి అడుగు పెట్టింది. విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి తమ ఇంటికి చేరుకొన్న సర్వే సిబ్బందితో ఆత్మీయంగా మాట్లాడి తన కుటుంబ వివరాలను, తమ తల్లిదండ్రుల వివరాలను సిబ్బందికి వివరించి సర్వే ఫరాలాపై సంతకాలు చేశారు. గ్రామంలో ఉన్న కుటుంబాల వివరాలు కూడ దగ్గరుండి నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పట్ల సామాజిక మధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలేవరు నమ్మొద్దని కోరారు. విద్యావంతులు సర్వేకు వ్యతిరేకంగా సామాజిక మధ్యమాల్లో మాట్లాడడం విచారకరమన్నారు. సబ్బండ వర్గాల ప్రజలకు సామాజిక,ఆర్థిక,విద్యా,ఉపాధి, రాజకీయ రంగాల్లో న్యాయం చేయడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా నిలబెట్టెందుకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కుల గణన చేపట్టి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.





## మహబూబ్ ఘాట్‌పై మరో పులి..
### రోడ్డు మీద రాజసం
### ఒలకబోస్తూ పెద్దపులి సంచారం..



**నిర్మల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పులుల కదలికలు పెరుగుతున్నాయి. గత వారం రోజులుగా జిల్లాలోని కుంటాల, సారంగాపూర్ మండలాల అటవీ ప్రాంతాల్లో పెద్దపులి, చిరుతల సంచారం కనిపించగా.. తాజాగా నిర్మల్ సమీపంలోని నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే దారిలో ఉన్న సహ్యాద్రి పర్వత శ్రేణుల పైన మహబూబ్ ఘాట్ వద్ద పెద్దపులి కనిపించింది. ఇరువైపుల నుంచి వాహనాల రాకపోకలు ఉండగా పెద్దపులి రోడ్డు దాటుతూ కనిపించడంతో వాహనదారులు ఉలిక్కిపడ్డారు. పెద్దపులి రోడ్డు దాటి వెళ్లిపోయిన తర్వాత వాహనదారులు సురక్షితంగా పయనమయ్యారు.

## బీసీల సంక్షేమానికి
# ఉద్యమించండి

**శ్రీరాంపూర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలోని బీసీ కులస్తులందరూ ఏకమై బిసి సంక్షేమానికి ఉద్యమించాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఏరియా నాయకులతో కలిసి ఆర్కే -5 గనిలో బిసి సంక్షేమ సంఘం విధివిధానాలు, స్థానిక సంస్థలు, సింగరేణిలో రిజర్వేషన్ల పరంగా జరుగుతున్న అన్యాయాలను తదితర అంశాలను కార్మికులకు వివరించారు. అందరూ కలిసికట్టుగా బీసీ సంక్షేమం కోసం ఉద్యమించి, శ్రీరాంపూర్ ఏరియాలో ఈ నెలలో జరగబోయే మహాసభలను భారీ ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఆర్కె-5 గని బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ కొట్టే శ్రీకాంత్, కో-కన్వీనర్ కొట్టే శ్రీకాంత్, ఆర్కే -6 కన్వీనర్ కారుకూరి నగేష్, కో కన్వీనర్లుగా సైదం చిరంజీవు లను నియమించారు. మహాసభలకు జన సమీకరణ, వెల్ఫేర్ అసోసియేషన్ కార్యక్రమాలను వీరి ద్వారా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ రాందాస్, రాజేందర్, గోపాల్, ప్రభాకర్ మల్లేష్, నంబయ్య, ప్రవీణ్, నాయకులు పేరం రమేష్, ముస్కే సమ్మయ్య, మారుతి, కొమురయ్య, బద్రి బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాసిరకం
# భోజనం పెడితే చర్యలు తప్పవు





### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ, పాఠశాలలు, వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, నాసిరకం భోజనం పెడితే చర్యలు తప్పవు అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ వాన్ వట్ బాలురు ఆశ్రమ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రూం మధ్యాహ్నం భోజనంను పరిశీలించి, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను స్వయంగా సబ్జెక్టుల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారు, మధ్యహ్నం భోజనం ఎంతమంది విద్యార్థులకు చేశారు. స్టోర్ రూంలో ఉన్న సరుకులు నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నాయా, రోజూ వారి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని వార్డెన్ ను అడిగి ఆరా తీశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ ఏ సబ్జెక్ట్ టఫ్ గా ఉందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఏఏ సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నారో.. ఆ సబ్జెక్టుల పై ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇందులో ప్రధానోపాధ్యాయులు సీవీ రావు, వార్డెన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన

**కాగజ్‌నగర్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాస్పల్లి శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గన్నారం జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత బృందం సభ్యులు అవగాహ కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ సాయి చరణ్ మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలు విద్యార్థులకు వివరించి తన తల్లితండ్రులకు తెలియజేయాలని విద్యార్థులకు తెలిపారు. ప్రతీ ఒక్కరు పొదుపు ఖాతా కలిగి ఉండడం వల్ల అనేక లాభాలు పొందవచ్చుని వివరించారు. భీమా వలన కలిగే లాభాలు రైతులకు పంట రుణాలు, బ్యాంకులో పొదుపు ఎలా చేయాలని, తదితర అంశాలపై కళాజాత బృందంచే అవగాహ కల్పించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనుమంతు, ఉపాధ్యాయులు రవి శంకర్, కళాజాత బృందం సభ్యులు, విద్యార్థి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. మేనేజర్ సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.





## పత్తి కొనుగోలు ప్రక్రియను
# సజావుగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 11 (ప్రభాత సమాచారం)**

పత్తి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పత్తి కొనుగోళ్ల పై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి ఆమె వ్యవసాయ మార్కెటింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన పత్తికి సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పత్తి పంటను అమ్మిన వెంటనే నిర్దేశించిన సమయంలోపు రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి తేమ శాతంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించి అధిక లాభాలు పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోజు వారీగా సేకరించిన పత్తికి సంబంధించిన వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పత్తి పంటను విక్రయించడానికి వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ యార్డులలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈసమావేశంలో మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మార్కెటింగ్ కార్యదర్శులు అజాం అలి, దుండా నాయక్, పుడ్యా నాయక్, గంగన్న, చంద్రశేఖర్ నాయక్, వెంకటేశ్వర్లు, వ్యవసాయ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

